## తెలంగాణా సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకం

కొడంగల్, జూన్ 2(ప్రభాతవార్త

తెలంగాణా సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమని బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు దామోదర్‌రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్ర అవిర్బావ దినోత్సవం సదర్భంగా కొడంగల్‌లోని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అద్వర్యంలో తెలంగాణా ఉద్యమకారులైన ఎర్రన్‌పల్లి శ్రీనివాస్(తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అద్యక్షులు)డాక ్టర్ వెంకటేశ్వర్లు(కొడంగల్), మధుసుదన్ రెడ్డి(రుద్రారం)ఉడిమేశ్వరం మధు(ఉడిమేశ్వరం)బాల్‌రాజ్‌గౌడ్(ఎర్రన్‌పల్లి), సముద్రమ్మ(పర్సా పూర్)వెంక టయ్య, రాములు(లక్ష్మీపల్లి), అశోక్(ఇందనూర్)లను ఘనంగా సనా ్మనించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమ ఫలితంగానే తెలంగాణా రాష్ట్ర అవతరణ సాద్యమైందన్నారు. తెలంగాణా రాష్ట్ర సాధన కోసంకేసీఆర్ అనేక పోరాటాలు చేశారన్నారు. తెలంగాణా సాధనలో ఉద్యమకారుల పాత్ర కీలకమన్నారు. ఈ సందర్బంగా తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అద్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా ఉద్యకారులను రాష్ట్ర నాయకత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దయాకర్‌రెడ్డి, పార్టీ పట్టణ అద్యక్షులు రమేష్‌బాబు, మాజీ కౌన్సి లర్ మధుసుదన్‌యాదవ్, నవాజ్, రఘునాధ్‌రెడ్డి, బిచ్చిరెడ్డి, మల్లేష్, చంద్రశేఖర్‌రె డ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల్ మండలం అభివృద్ధివేగవంతం

దుద్యాల్, జూన్ 02, ప్రభాతవార్త: దుద్యాల్ మండలం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎ నుముల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలో వివిధ అభివృద్ధి ప నులకు శంకుస్థాపనలు చేశారు. రూ.1 కోటి 56 లక్షలతో పోలేపల్లి నుండి సర్జఖాన్ పేట్ వయా పల్లెగడ్డ బీటీ రోడ్డు ప ఎల ు ప్రారంభించారు. పోలేపల్లి లో రూ.1 కోటి 25 లక్షలతో పాఠశాల భవన నిర్మాణానికి, రూ. 30 లక్షలతో గ్రామ మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసి ప నులు ప్రారంభించారు. హకీంపేట్‌లో రూ.2 కోట్ల 40 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ ప నుల ు ప్రారంభించారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా మట్టి రోడ్లు ఉండకూడదని అందుకుగా ు అన్ని రోడ్ల ు బీటీ రోడ్లుగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. రోడ్లు నిర్మాణం వేగంగా సాగుతుందని రోడ్డు నిర్మాణానికి రైతులు కూడా సహకరించాలని కోరారు. మండలం వేగంగా అభివృద్ధి చెందితేనే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, నర్సింలు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, పుర్ర పెంటయ్య యాదవ్, వెంకట్ రెడ్డి, సీసీ వెంకటయ్య, పులిందర్ రెడ్డి, సీతారాం, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూభారతి పై అవగాహన

### రైతుల రెవెన్యూ సమస్యలకు చెక్

**తహసిల్దార్ గౌతమ్ కుమార్,**

**మొయినాబాద్, జూన్ 2, ప్రభాతవార్త** : నేటి నుండి అనగా జూన్ 3వ తేది నుండి గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు, మొయినాబాద్ మండలంలోని గ్రామాలకు రెవెన్యూ అధికారులు జూన్ 20వ తేది వరకు గ్రామాల్లోకి వస్తున్నారని, నూతన రెవెన్యూ చట్టం భూ భారతి పై రైతులకు అవగాహను అదే విధంగా గ్రామంలో భూ సమస్యలు ఉన్న రైతుల సమస్యలను పరిష్కారం చేయడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమారన తెలిపారు, నూతన రెవెన్యూ చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తు, రైతులకు ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తారని, గ్రామాల్లో రైతుల భూసమస్యలను స్వికరించి, వాటిని వెంట వెంటనే పరిష్కారం మార్గం చూపడం, వీలైనంత త్వరగా రైతుల భూసమస్యలను పరిష్కరిచడమే లక్ష్యంగా ఈ కార్యాక్రమం నిర్వహిస్తున్నట్లు, ఎమ్మార్వో, ఆర్డీవో స్దాయిలో సమస్యలకు వెంటనే 4 గంటల్లో పరిష్కారం జరుగుతుందని, రైతులు ఇట్టి కార్యాక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు,

పోటో రైటప్

## చేవెళ్ళ మున్సిపాలిటీని అదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి**

చేవెళ్ల, జూన్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలోనేచేవెళ్లమున్సి పాలిటీని ఆదర్శ మున్సి పాలీటిగా తీర్చిదిద్దుతామని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడించారు. సోమవారం చేవెళ్ల మున్సి పల్ పరిధిలో వంద రోజుల ప్రణాళిక ప్రారంబీంచారు. చేవెళ్ల మునిపల్ కార్యాలయం నుండి గుండం వరకు పాద యాత్రను చేసి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించే ప్రణాళికను లాంఛనంగా ప్రారంబీంచారు. అనంతరం మున్సి పల్‌లో పనిచేస్తున్న కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ అభివృద్ధికి నిరంతర పాటు పడుతామన్నారు. అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేయాటానికైన సిద్దంగా ఉన్నామన్నారు. చేవెళ్ల మున్సి పల్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిలకను తయారు చేయాలన్నారు. చేవెళ్ల గ్రామానికి వెల్లే రహదారిని, గుండం అభివృద్ధికి నిధులు మంజూరు చేశామన్నారు. గత పది సంవత్సరాలుగా అనేక కోట్ల రూపాయలతో చేవెళ్లను మరింతగా అభివృద్ధి చేశామన్నారు. గతంలో చేవెళ్ల పరిసర ప్రాంతాల్లో రోడ్లు, రహదారులు, డ్రైనేజీ, విది లైట్లు సక్రమంగా లేకుండేనని తాను ఏమ్మెల్యేగా ప్రమాణం చేసిన నాటి నుండి అన్ని వసతులను కల్పించామన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు, విదిలైట్లు, డ్రైనేజీ పనులను చేపించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు వారు చేవెళ్ల మున్సి పాలిటిని చూసేందుకు వచ్చే విధంగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, మున్సి పల్ కమీషనర్ పూర్ణచందర్, తహసీల్దార్ క్రిష్ణా, పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, సీనియర్ నాయకులు మర్పల్లి క్రిష్ణారెడ్డి, బల్వంత్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,, ఆగిరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల మున్సి పల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసిలు గుండాల రాములు, బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, జాంగీర్, శంకర్, ఎ ాహన్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## కారు బోల్తా పడి వ్యక్తి మృతి మరో ఒకరికి గాయాలు

షాబాద్, జూన్ 02, ప్రభాతవార్త:కారు బోల్తా పడి ఓ మృతి చెంది, మరో వ్యక్తి కి గాయాలైనసంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన వివరాల మేరకు,.. కొందుర్గు మండలం, చిన్న ఉమెత్యాల గ్రామానికి చెందిన ఇసంతపురం శ్రీకాంత్ (25) కారు డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 1న పని నిమిత్తం షాబాద్ కు స్నేహితుడు మహేష్ తో కలిసి షిఫ్ట్ కారు (టీఎస్06ఈజీ507)లో వచ్చి, పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మరియాపూర్ సమీపంలో అదుపు తప్పి కారు బోల్తా కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ లో షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షి ంచి శ్రీకాంత్ చనిపోయాడని తెలిపారు. మహేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య అనూష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులు సమర్ధవంతంగా నిర్వహించాలి

### కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.



-మాట్లాడుతూన్న కలెక్టర్ సి.నారయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్, మే02, ప్రభాతవా**ర్త:-ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన భూభారతి చట్టం కింద భూ సంబంధిత సమస్యలపై రైతులు, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించేందుకు వీలుగా జూన్ 03 నుండి అన్ని మండలాలలో గ్రామాల వారీగా చేపట్టనున్న రెవెన్యూ సదస్సులను సమర్ధవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. సోమవారం ఆర్డీఓలు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సర్వేయర్లకు రెవెన్యూ సదస్సుల నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే పైలెట్ ప్రాతిపాదికన జిల్లాలోని కొందుర్గు మండలంలో గల గ్రామాలలో రెవెన్యూ సదస్సులను జరిపి, క్షేత్రస్థాయి విచారణ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదే తరహాలో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించాలని అన్నారు. జూన్ 03 నుండి 23 వ తేదీ లోపు రెవెన్యూ సదస్సులను విజయవంతంగా పూర్తి చేయాలని గడువు విధించారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటలకు సదస్సులు ప్రారంభం కావాలని, సాయంత్రం వరకు అందుబాటులో ఉంటూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ రెవెన్యూ బృందాలు సకాలంలో గ్రామాలకు చేరుకోవాలని, సదస్సుల నిర్వహణకు సంబంధించిన సమాచారాన్ని ఒకటి, రెండు రోజుల ముందే ఆ ప్రాంత రైతులు, ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే చోట తాగునీరు, సరిపడా కుర్చీలు వంటి మోలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులకు సహకరించేలా హెల్ప్ డెస్క్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా దరఖాస్తులు దాఖలు చేసేలా చూడాలని, రిజిస్టర్లలో సమగ్ర వివరాలను నమోదు చేస్తూ, పూర్తి డాటాను కంప్యూటర్ ఆన్లైన్ లోనూ పొందుపర్చాలని ఆదేశించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, పక్కాగా ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహించాలని, మొక్కుబడిగా కాకుండా ప్రతి అంశాన్ని ఎంతో జాగ్రత్తగా, సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, భూభారతిలోని నిబంధనలపై పరిపూర్ణమైన అవగాహనను కలిగి ఉన్నప్పుడే, తప్పిదాలకు తావులేకుండా దరఖాస్తుల పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహించగల్గుతారని తెలిపారు. ముందుగా డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావు లేకుండా, విచారణ ప్రక్రియను పూర్తి నిబద్ధత, నిజాయితీగా నిర్వహించాలని సూచించారు. అవకతవకలకు తావు కల్పిస్తే ప్రభుత్వ యంత్రాంగానికి, రెవెన్యూ వ్యవస్థకే చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు తలొగ్గకుండా భూభారతి దరఖాస్తుల విచారణలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరేలా రెవెన్యూ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

సంబంధిత అధికారులు ఎవరైన కావాలని పొరపాట్లు చేస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని, సస్పెండ్ చేసేందుకు కూడా వెనుకాడబోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థను అమలు చేస్తున్నందున, ప్రతి దరఖాస్తునుఎంతో జాగ్రత్తగా పరిష్కరించాల్సి ఉంటుందని, దరఖాస్తుదారుడు తిరిగి అప్పీలుకువెళ్లేపరిస్థితిఉత్పన్నం కాకుండా నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా విచారణ జరిపి వాస్తవ పరిస్థితులతో కూడిన అభిప్రాయాలను నివేదికలో పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ ప్రక్రియలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరు సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. సాదాబైనామాలు, పీ.ఓ.టీ దరఖాస్తులకు సంబంధించి రికార్డుల పరిశీలన, ప్రభుత్వం వెలువరించే మార్గదర్శకాలకు అనుసరిస్తూ సాదాబైనామా, పీ.ఓ.టీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఒకే దరఖాస్తులో ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో భూ సమస్యలను పొందుపరిస్తే, ప్రతి సమస్యను తప్పనిసరిగా పరిశీలిస్తూ వేర్వేరుగా విచారణ జరపాలని అన్నారు. ప్రభుత్వ భూములను, అసైన్డ్ భూములను పరిరక్షి ంచాలని అన్నారు. రెవెన్యూ సదస్సులు రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.

## నాణ్యమైన విత్తనాలనే ప్రభుత్వం సరఫరా చేస్తుంది

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్02)** : రైతులకు అధిక దిగుబడులను అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వరి, జొన్న విత్తనాలను పంపిణీ చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం షాద్‌నగర్ ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు వరి, జొన్న విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన 361 మంది రైతులకు 10 కిలోల చొప్పున పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. మొత్తం 114 రెవెన్యూ గ్రామాలలో విత్తనాలను పంపిణీ చేయబోతున్నట్లు తెలిపారు. వరి రైతులు 305 మంది, జొన్న రైతులు 56 మందికి విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రం ద్వారా నూతన వంగడాలను కనుగొని రైతులకు అధిక దిగుబడి వచ్చే విధంగా విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. వరి రైతులు ఎకరానికి 40 నుండి 45 క్వింటాళ్ల వరిని దిగుబడి చేసుకునే విధంగా నూతన వంగడాలను పరిశోధన చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేఎన్ఎం 1638 వరి రకం ద్వారా అధిక దిగుబడులు వస్తాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ా వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తాంనియోజవకర్గంలో ఇంకా అత్యధిక స్థాయిలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఎనమిది వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 80 వేల క్వింటాళ్ల వరిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ వారికి మద్ధతు ధరతో పాటు 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏడీ నిశాంత్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, జితేందర్ రెడ్డి, షకీబ్, గంగమోని సత్తయ్య, లింగారెడ్డిగూడెం అశోక్, ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాలు

**పుస్తక ప్రదర్శనను పరిశీలించిన ఎమ్మెల్యే శంకర్**

**రూ.20 వేలతో పుస్తకాలు సమకూర్చేందుకు ఎమ్మెల్యే విరాళం**

షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్02) :గ్రంధాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాల వంటివని, గ్రంధాలయాలు సమాజానికి విద్యాసంబంధిత మరియు సాంస్కృతిక కేంద్రాలుగా ఉపయోగపడతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ గ్రేడ్ 1 శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొప్పుల మదన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, తదితర స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ రూ.20 వేలను విరాళంగా అందజేశారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వెయ్యి పుస్తకాలను సేకరించి వాటిని ఎమ్మెల్యే ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాలు సమాజానికి జ్ఞానాన్ని పంచుకోవడానికి, చదువుకోవడానికి, సమాచారం పొందడానికి ఒక ముఖ్య సాధనంగా ఉంటాయని అన్నారు. పుస్తక సేకరణ కార్యక్రమం చాలా గొప్పదని పేర్కొన్నారు. గ్రూప్ విద్యార్థుల సౌలభ్యం కోసం పుస్తకాలను అందుబాటులోకి తేవడం గొప్ప విషయమని, విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, రఘు నాయక్, ఇబ్రహీం, కత్తి చంద్రశేఖరప్ప, తిరుపతిరెడ్డి, సర్వర్ పాష, ముబారక్ ఖాన్, క్యూసెట్ శ్రీను, మాధవులు, తదితరులు పాల్గొన్నారు.

## నాడు విమర్శలు..నేడు పోగడ్తలు..

### చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యపై మారిన నేతత స్వరం

**చేవెళ్ల, జూన్ 2, ప్రభాతవార్త**

చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యపై చేవెళ్ల నేతల స్వరం మారింది. నాడు విమర్శలు చేసిన నేతలే..నేడు పోగడ్తలతో ఏమ్మెల్యే కాలే యాదయ్యను ఆకాశానికి ఎత్తెసిన అరుదైన సంఘన సోమవారం చేవెళ్ల మున్సి పల్ పరిధిలో వంద రోజుల ప్రణాళిక ప్రారంబొత్సవం సందర్బంగా చేవెళ్ల గుండం వద్ద ఏర్పాటు చేసిన సభలో దర్శనమిచ్చింది. గుండం వద్ద ఏర్పాలు సభలో పలువురు నేతలు చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య లాంటి మంచి మనిషి జీవితంలో చూడలేదని, ఏ పని అడిగిన కాదనకుండా ఇచ్చిన అయనకు తామంతా రుణపడి ఉంటామని పోగిడారు. వరుసగా నేతలు ఇలా ఒకరి తరువాత ఒకరు పోడటంతో అక్కడ ఉన్న మరికొంత మంది నేతలు ముక్కున వెలువెసుకుని గుసగుస లాడారు. నాడు విమర్శించిన నేతలే నేడు పోగడటం ఎంటి అశ్యర్యానికి గురైనారు. ఒక్క సారిగా పోగడ్తలతో ఏమ్మెల్యే కాలే యాదయ్యను ఎత్తుకోవడంలో అంతర్యమెమిటోనని పలువురు గుసగుసలాడారు. చేవెళ్ల గ్రామ పంచాయతీతో పాటు 12 గ్రామ పంచాయతీల పరిధిలోని పలువురు నాయకులు చేవెళ్ల మున్సి పల్‌గా మార్చోద్దంటూ దర్నాలు చేస్తూ పరోక్షంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్యపై విమర్శినాస్త్రాలు సందించారు. చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వంటేద్దు పోకడలు అవలంబిస్తున్నారని, చేవెళ్ల మున్సి పల్‌గా మార్చకుడదంటే మార్చుతున్నారంటూ పలువురు నేతలు విమర్శించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా చేవెళ్ల మున్సి పల్‌గా మారిన తరువాత నిర్వహించిన మొట్టమొదటి సభలో చేవెళ్ల మున్సి పల్‌గా మారితే తమకు కష్టం అవుతుందని అపూహలుండేవని, కాని ఇప్పడు అపూహలు తోలగిపోయాయని పలువురు నేతలు చెప్పుకోచ్చారు. చేవెళ్ల మున్నిపల్ అయితేనే అభివృద్ధి మరింతగా సాద్యపడుతుందని నేతలు తమ స్పీచ్‌లో పోగడటం విచిత్రం. నాడు అభివృద్ధి కాదన్న నేతలే నేడు అభివృద్ధి జరుగుతుందనడంలో నేతల దోరణి మారిందని స్పష్టంగా తెలుస్తుంది. నాటికి..నేటికి నేతల నడవడికలో.. మాటలో..చాలా మార్పు సంబవించిందని పలువురు నేతలు గుస గుసలాడారు.

## పరిగి ఎస్సైకి ఉత్తమ సేవా ప్రశంసాపత్రం

**పరిగి జూన్2 ప్రభాతవార్త** : రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఉత్తమ ప్రతిభావంతమైన సేవలకు గాను అందించే అవార్డుల ప్రధానోత్సవంలో, లా అండ్ ఆర్డర్ విభాగంలో పరిగి ఎస్సై ఎమ్. సంతోష్ కుమార్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పోలీసు విధుల పట్ల పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ చేస్తున్న ప్రతిభావంతమైన సేవలను గుర్తిస్తూ, లా అండ్ ఆర్డర్ విభాగంలో ఆయన చేసిన కృషిని అధికారులు గుర్తించి, ఉత్తమ ప్రతిభావంతమైన ఎస్సైగా సంతోష్ కుమార్ ను ఎంపిక చేశారు. సోమవారంస్పీకర్ ప్రసాద్‌కుమార్ , అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, కలెక్టర్ ప్రతీక్ జైన్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా సంతోష్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ కొరకు నిరంతరం, నిస్వార్థంగా మరిన్ని సేవలను అందిస్తానని, సేవలను గుర్తించి తనను ఎంపిక చేసినందుకు పై అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

షాద్‌నగర్ రూరల్, జూన్ 2, (ప్రభాత వార్త) : రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంగాలో గ్రామస్థులంతా కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాయిలు, రసూల్, శివశంకర్, రేకుల రాములు, మహమ్మద్ సలీంలాల్, మహ్మద్, చౌదూరి శ్రీధర్, నర్సింగరావు, బైండ్ల యాదయ్య, యాదయ్య, సదానందం, సిద్దులు, గౌస్మియా, బండాల లింగం, వంశీ, నర్సింలుగౌడ్, హమ్మద్ అమీర్, రెడ్యానాయక్, రామగల జంగయ్య, దశరథ, మేతరి జంగయ్య, అన్ని గ్రామ కమిటీలు ఉద్యమ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రంధాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాలుగ్రంధాలయాలు ఈ సమాజ ఉన్నతికి దారిదీపాలు

### పూర్వ విద్యార్థుల ఆపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**మొయినాబాద్ జూన్ 02, ప్రభాతవార్త** : పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా ఏర్పాటుచేసుకున్నారు, మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలో ఉన్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు, 1998,99 వ సంవత్సరంలో 10 వ తరగతి చదువుకుకొని, వారి వివిధ రంగాల్లో స్దిరపడి దాదాపు 26 ఏళ్ళ తరువాత వారు ఆత్మీయంగా కలుసుకున్నారు, చేవెళ్లమండలలోని ముడిమ్యాల గ్రామాంలో ఓ ఫామ్‌హౌస్‌లో ఆత్మీయ కలయిక ఏర్పాటుచేసుకున్నారు, ఈ కార్యక్రమానికి వారి చిన్నతనంలలో విద్యాబుద్ధులు నేర్పిన నేర్పిన ఉపాద్యాయులలతో కలిసి కన్నుల పండువగా నిర్వహించుకున్నారు, పూర్వ విద్యార్దుల సమ్మేళనానికి సుమారుగా 40 మంది విద్యార్దులు హజరయ్యారు, పాఠశాలను వీడి 26 ఏళ్ళు పూర్తిచేసుకొని 27 సంవత్సరానికి చేరుకున్నారు, వారి ఉపాధ్యాయులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది, ఒకరిని ఒక్కరు, ఆత్మీయంగా పలుకరించుకొని, ఆలంగనం చేసుకున్నారు, అంతే కాకుండా, విద్యార్ది దశలో తెలిసి తెలియకుండా ఉపద్యాయులను ఇబ్బందులకు గురిచేసిన సందర్బాలను గుర్తుచేసుకొని వారిని పెద్ద మనుసుతో క్షమించాలని కొరారు, ఒకోక్కరు, వారి విద్యాబుద్ధులతో పాటు నాడు గురువులు నేర్పిని జ్ఞానాన్ని వృద్ధిలోనికి రావడంతో పాటు సమాజజొంలో వెనుకబడిన వారిని కూడ వృద్దిలోనికి తీసుకోచ్చే విధంగా కృషిచేయాలని చిలూనఊరు గురుకుల బాలుర పాఠశాల మాజి ప్రిన్సి పాల్ కోరారు, తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎలాంటి సమయాల్లో నైనా ఆపద కలిగినప్పుడు కనీస నైతిక బాద్యతగా మద్దతుగా ఉండి సహాయం చేయాలని తెలిపారు, సంతోషంగా ఉందని ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తమలో గట్టి బంధాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఒక మైలురాయివంటిదని చెప్పాడు, ఆత్మీయ కలయికతో ఆగకుండా అందరు ఒక సోసైటి గా ఏర్పడి విదాబుద్దులు పోందిన పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రస్తుత విద్యార్దులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారు ఉంటే వారిని ప్రోత్సహించే విధంగా అభినందించడానికి ముందుకు రావాలని కోరారు, ఈ కార్యాక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, బాలకృష్ణ, పద్మారెడ్డి, భారతి, తాజావుద్ధీన్, పద్మకుమారి, విజయ్‌కుమార్, పూర్వ విద్యార్దులు పాల్గోన్నారు,

# తెలంగాణ అభివృద్ధి నినాదంతో ముందుకెళ్తున్నాం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



రాష్ట్ర దినోత్సవ వేడుకల్లో కానరాని పోలీసుల తీరుపై ఎమ్మెల్సీ ఆగ్రహం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (జూన్2)** : తెలంగాణ అభివృద్ధి నినాదంతో రాష్ట్ర ఆర్ధిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఉద్ఘాటించారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా.. భవిష్యత్ ప్రణాళికలు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ఎమ్మెల్యే అతిథిగా హాజరయ్యారు. ఆర్డీవో కార్యాలయం, మున్సి పల్ కార్యాలయం, గ్రంథాలయం, ఎంపీడీవో కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం తదితర కార్యాలయాలలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ శంర్ పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పోరాటంతో 12వ సంవత్సరంలోకి తెలంగాణ అడుగు పెడుతుందని అన్నారు.

అయితే ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన ఆవిర్భావ వేడుకల్లో గాంధీ ఫొటో పెట్టలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, తొలిదశ ఉద్యమకారుడు నాగిళ్ల గోపాల్ గుప్త కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఆయా ప్రభుత్వ శాఖల వద్ద ఏర్పాటు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఆనవాయితీ ప్రకారం ఇతర అవసరాల దృష్ట్యా స్థానిక పోలీసులు ఎమ్మెల్యేకు బందోబస్తుతో పాటు ఆయా ప్రభుత్వ శాఖల్లో గౌరవ వందనం ఇవ్వాల్సిన అవసరం ఉన్న సందర్భంగా పోలీసులు ఎక్కడా కానరాలేదు. సీఐ విజయ్ కుమార్ ఎక్కడ అని ఎమ్మెల్యే ప్రశ్నించగా, నాయకులు రాలేదని సమాధానం చెప్పారు.

మండల రెవెన్యూ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో గౌరవ వందనం లేదా అని ఎమ్మెల్యే రుసరుసలాడారు. గత వేడుకలలో పోలీసు అధికారులు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం, అదేవిధంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు అవసరమైన చోట గౌరవ వందనం ఇచ్చే ఆనవాయితీ ఉండేది. అయితే పోలీసు జాడ కనిపించకపోవడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీష్వ కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సి పల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ నాయకులు రఘు, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, చెంది తిరుపతిరెడ్డి, చెన్నయ్య, అగ్గనూరు బస్వం, అందె మోహన్, దిలీప్, సర్వర్ పాష, సోలీపూర్ శ్రీశైలం గౌడ్, జాంగారి రవి, మంచిరేవుల అశోక్, లింగారెడ్డిగూడ అశోక్, సురేష్ గౌడ్, పాల్గొన్నారు. –

